

## మృతురాలి కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం...




# ప్రజాజ్యోతి

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

శుక్రవారం 07-11-2025 | పేజీలు : 6


# అక్రమ సంబంధం, ఆస్తి తగాదాలే అత్యాయత్నానికి కారణం

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ







కల్వకుర్తి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) : కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని సంజాపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం గుర్రం జంగయ్య కుటుంబ పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షిస్తామని నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. గురువారం ఎస్పీ సంజాపూర్ లోని హత్యయత్నం సంఘటన స్థలాన్ని, క్షతగ్రాతుల వ్యవసాయ పొలాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుర్రం జంగయ్య కుటుంబా సభ్యులపై మరణయుధాలతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచిన 6 గురు నిందితులలో 5 గురిని పట్టుకున్నామని, ఒకరి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. హత్యయత్నం చేసిన వీరిపై కఠిన చర్యలు తీసుకొని తగిన శిక్ష పడేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. ఈదాడుల్లో చెర్కుర్ గ్రామానికి చెందిన ఇద్దరు, వెల్దండ మండలానికి చెందిన 4 గురు దాడికి పాల్పడారని వెల్లడించారు. దాడిలో గాయపడిన ముగ్గురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. అక్రమ సంబంధం, ఆస్తి తగాదాల్లో వచ్చిన విభేదాలే ఘటనకు కారణమని తెలిపారు. క్షతగాత్రుడు పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల పనితీరును పరిశీలించిన ఎంపీడీవో శ్రీ కిషోర్ కుమార్



(ప్రజా జ్యోతి) నవంబర్ 6: ఈరోజు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురహరిదొడ్డిను నూతన ఎంపీడీవో శ్రీ కిషోర్ కుమార్ పర్యవేక్షించడం జరిగింది. పర్యవేక్షణలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు వారు చేస్తున్న పనితీరును క్షుణంగా పరిశీలన చేయడం జరిగింది.



### విరిగిపోయిన విద్యుత్ స్తంభం చెట్టుకు

# వేలాడుతున్న విద్యుత్ వైర్లు

- నెలరోజులైనా పట్టించుకోని విద్యుత్ అధికారులు..

: గ్రామ యువకుడు ఖతల్ హుస్సేన్

మండల కేంద్రంలోని గురజాల గ్రామంలో విరిగిపోయిన విద్యుత్ స్తంభం చెట్టుకు వేలాడుతున్న విద్యుత్ వైర్లు గురువారం గ్రామ యువకుడు ఖతల్ హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల రోజుల క్రిందట మా ఇంటి దగ్గర ఉన్న కరెంటు స్తంభం విరిగిపోయింది అట్టి విద్యుత్ స్తంభానికి ఉన్న కరెంటు వైర్లను పక్కన ఉన్న వేప చెట్టుకు కట్టి వదిలేశారు.పలుమార్లు విద్యుత్ అధికారులకు కరెంటు స్తంభం వేయాలని కోరగా రెండు రోజుల్లో వేస్తాం,మూడు రోజుల్లో వేస్తామని చెప్పారు నెలరోజులైనా కూడా విద్యుత్ స్తంభం వేయలేదు. గ్రామపంచాయతీ కార్యదర్శి చెప్పిన కూడా పట్టించుకోవడం లేదు.వేప చెట్టు కట్టిన వైర్లు గత రెండు మూడు రోజుల నుంచి వర్షం కురుస్తున్న నేపథ్యంలో వేప చెట్టుకు కరెంట్ షాక్ వస్తుంది అటువైపు చిన్న పిల్లలు తిరుగుతారు అని చెప్పిన కూడా విద్యుత్ అధికారులు కానీ గ్రామపంచాయతీ కార్యదర్శి పెడచెవిన పెట్టేస్తున్నారు అని అన్నారు. విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి విద్యుత్ స్తంభం వేయాలని కోరగా విద్యుత్ అధికారి నన్నే బెదిరిస్తావా నువ్వు నీవు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో ఏం చేసుకుంటావో చేసుకో అని అంటున్నాడు అని తెలిపాడు. కనుక జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని అలాగే మండల విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.



## తులకు ఇబ్బందులు కలగకుండా
# పత్తి కొనుగోలు జరగాలి

: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



గద్వాల నవంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):రాష్ట్ర వ్యాప్తంగా మిల్లుల యజమానులు తల పెట్టిన సిసిఐ కొనుగోళ్ల బంద్ ను ఉపసంహరించుకోవడం జరిగిందని, ఈ నెల 6వ తేది నుండి యధావిధిగా పత్తి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. అకాల వర్షాల వలన ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర (ఎం ఎస్ పి)చెల్లింపు,కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు,తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్లు సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని ఆయన అన్నారు.పత్తి కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా,పారదర్శకంగా,వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం,తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం,బరువు,తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు.

## రైతులు పండించిన వరి ధాన్యము చివరి గింజ వరకు
# ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

: జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



గద్వాల నవంబు06 (ప్రజా జ్యోతి ప్రతినిధి): గురువారం ధరూర్ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని ప్రతి రైతుకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టిందని తెలిపారు.ఈ ఏడాది జిల్లాలోని అన్ని మండలాలకు గాను మొత్తం 81 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.గతంలో రైతులు తమ ధాన్యాన్ని గిట్టుబాటు ధర రాకపోయినా రైస్ మిల్లర్లకు అమ్మకానికి ఇవ్వాల్సి వచ్చేదని,అయితే ఇప్పుడు ప్రభుత్వం స్వయంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం రైతు సంక్షేమానికి దారితీసే చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు."ధాన్యంలో తేమశాతం 17% కి మించకూడదని తెలిపారు.రైతులు బాగా ఎండబెట్టి,తాళ్లు మట్టి లేకుండా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం తూకం వేసి,వివరాలు ఆన్లైన్లో అప్లోడ్ అయిన తర్వాత రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల వివరాలు వెల్లడిస్తూ,ఎ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389,సాధారణ రకానికి రూ.2,369, అలాగే సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఇవ్వబడుతుందని చెప్పారు.రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కేంద్రాలకు ధాన్యం సరఫరా సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇంతకుముందు జిల్లాలోని రైతులు తమ ఉత్పత్తిని కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు కేంద్రాలకు తరలించాల్సి వచ్చేదని, ఇప్పుడు కర్ణాటక నుండి ధాన్యం మన జిల్లాకు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్స్,గన్నీ బ్యాగ్స్, టార్పాలిన్లు వంటి అవసరమైన సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ సీజన్లో జిల్లాలో సుమారు 2 లక్షల టన్నుల ధాన్యం,దాదాపు ₹500 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనుందని,ఇది రైతుల ఆదాయ వృద్ధికి, జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.గతంలో కొనుగోలు కేంద్రంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించి,ఈ సంవత్సరం అన్ని కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే పూర్తి ఏర్పాట్లు చేసినందున రైతులు సమన్వయంతో సహకరించి సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ఎ గ్రేడ్ వడ్లకు రూ.2,389,సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని,అదనంగా సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ పంటలను దళారులకు విక్రయించకుండా,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్మకాలు జరపాలని సూచించారు.అదేవిధంగా మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని,మహిళా సంఘాల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు,తూకం సదుపాయాలు,టార్పాలిన్లు వంటి అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయని,రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం అమ్మకాలు పూర్తి చేసుకోవచ్చని అన్నారు.ధాన్యం కొనుగోలు జరిగిన తర్వాత రెండు నుండి మూడు రోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని,ఈ విధంగా ప్రభుత్వం రైతుల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తోందని తెలిపారు. పర్యావరణహిత వ్యవసాయం ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ,"నేను కూడా రైతు బిడ్డనే. ఈసారి నా పొలంలో సగం భాగంలో యూరియా ఉపయోగించకుండా పంటలు పండిస్తున్నాని,రెండు మూడు రోజుల్లో ఆ పంట ఎంతగా పండుతుందో పరిశీలిస్తున్నాని తెలిపారు.భవిష్యత్తులో రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ శ్రీనివాసులు,ఏఓ శ్రీలత,ఐకెపి సంఘం నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు, కళాశాలలు, ప్రజా స్థలాల్లో
# అప్రమత్త పర్యవేక్షణతో గద్వాల్ "షీ" టీమ్

: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

* "షీ"కి చెప్పండి,సేఫ్ గా ఉండండి
* భరోసా,రక్షణ,స్పందన కల్పించడం లో "షీ"టీం సిద్ధం



గద్వాల నవంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):జిల్లాలో మహిళల,బాలికల రక్షణకై పోలీస్ షీ టీమ్ ప్రత్యేక దృష్టి పెట్టి,తక్షణ స్పందనతో కాల్ చేసిన వారికి భరోసా,రక్షణ కల్పిస్తూ, ఆకతాయిలకు చెక్ పెడుతుందని,మహిళలు,బాలికలు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా షీ టీమ్ నంబర్ 8712670312 కు కాల్ చేసి,సేఫ్ గా ఉండాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు,తెలిపారు.గత నెల 'షీ' టీం పని తీరును జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,మహిళలను, బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.షీ టీమ్ ప్రత్యేకంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో,స్కూల్స్,కాలేజ్ (విద్యాసంస్థల)వద్ద పబ్లిక్ ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను,బాలికలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గడిచిన అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ బృందం యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు,పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 16 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,103హాట్స్పాట్ ల తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు.02 పిటిషన్లు స్వీకరించి,02ఈపెట్టి కేసులు నమోదు చేసిందని,13 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని,13 మందిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిందని తెలిపారు.ఆపద సమయంలో షీ టీమ్ ను సంప్రదించాలంటే 8712670312 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.'షీ' టీమ్ అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్,గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు నేరాలపై,చట్టాలపై,సైబర్ నేరాలపై మానవ అక్రమ రవాణా పై,సెల్ఫ్ డిఫెన్స్,టీ సేఫ్,డయల్ 100,సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజాజ్యోతి వార్తకు స్పందించిన అధికారులు

* డ్రైనేజ్ నిర్మించడానికి గ్రామపంచాయతీలో నిధులు లేవు:పంచాయతీ కార్యదర్శి
* రోడ్ల పైన మురికి నీరు ఇడుస్తున్న వారికి నోటీసులు జారీ




నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో రోడ్ల పైన మురికి నీరు అనే కథనం బుధవారం రోజు ప్రజాజ్యోతి పేపర్ లో రావడం జరిగింది. ప్రజా జ్యోతి పేపర్ లో వచ్చిన కథనానికి మండల గ్రామ అధికారులు స్పందించి ఖాజీపూర్ గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్నటువంటి సమస్యను తెలుసుకొని బట్టలు ఉతికిన నీరుని రోడ్డుపై రానివ్వకూడదని అక్కడ ఉన్న కాలనీవాసులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శజీల్ సూచించారు.అదేవిధంగా రోడ్లపైన బట్టలు ఉతుకుతున్న వారికి నోటీసులు ఇచ్చానని గ్రామ కార్యదర్శి తెలిపారు. డ్రైనేజీ నిర్మించడానికి గ్రామపంచాయతీలో నిధులు లేని కారణంగా ఇప్పుడు నిర్మించలేకపోతున్నామని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన వెంటనే డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. డ్రైనేజీ సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి డ్రైనేజీ నిర్మించి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరారు.

# నిరుద్యోగ భృతిని అమలు చేయాలి

* జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలి
* డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధం సైదులు



అచ్చంపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చిన నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్తం సైదులు డిమాండ్ చేశారు. గురువారం నాడు అచ్చంపేట పట్టణంలో సిఐటియు కార్యాలయం పై డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధం సైదులు మాట్లాడుతూ పోరాటం త్యాగం పురోభివృద్ధి లక్ష్యంగా దేశంలో యువత సమగ్రఅభివృద్ధితోపాటు నాందిగా నవంబర్ 1 నుండి 7 వరకు తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలో లుధియానా జిల్లాల్లో జరిగిన మొదటి మహాసభల్లో డివైఎఫ్ఐ ఏర్పడిందని వారు వెల్లడించారు అప్పటినుండి ఇప్పటివరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ 46 ఏండ్లుగా పోరాటాలు చేస్తుందని వారు అన్నారు. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా యువత శక్తి వినియోగించడం వల్లనే సాధ్యమైందని వారన్నారు మరియు దేశంలోని అనేక సమస్యలపై నిరంతరం పనిచేస్తుందని సైదులు పేర్కొన్నారు. కుల.మత ఉన్మాదులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు మతం పేరుతో జరిగే రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా దేశంలో పాలిస్తున్న ప్రభుత్వం యువకులకి యువతికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని గుర్తు చేస్తారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు యువతీ యువకులకు కల్పిస్తామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను మర్చిపోయారని వారు విమర్శించారు. ఉపాధి అవకాశాలు కల్పించకుండా మత విభజన చేస్తూ కాలయాపన చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. యువతలో ఉన్న ప్రతిభను బయట తీయడానికి డివైఎఫ్ఐ దేశమంతటా వివిధ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టు దేశమంత విస్తరించిందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు గిరిబాబు ఉపాధ్యక్షులు శివ కమిటీ సభ్యులు సంజు సాయి, మల్లేష్ వెంకటేష్, రంజిత్ పాల్గొన్నారు




# ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

* అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి) : నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శంకర నేత్రాలయ కమిటీ వైద్యశాఖ చెన్నై వారి సౌజన్యంతో ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని కంటిలో శుక్లాలు ఉన్నవారు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ హైదరాబాద్ సోదరులైన అండపల్లి రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగాల మండల కేంద్రానికి సంబంధించిన కంటి శుక్లాలతో బాధపడుతున్న వారు తోపాటు నియోజకవర్గంలోని కంటి శుక్లాలతో కంటి చూపు మందగించిన ప్రజలువారు కూడా ఈ శిబిరంలో పాల్గొనవచ్చు అని. అట్టి వారికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# కళ్ళకు గంతలు కట్టుకొని విద్యార్థులు నిరసన

* విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగిస్తా
* ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్




అచ్చంపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి) : ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో వివిధ కళాశాల విద్యార్థులతో కళ్లకు గంతలు కట్టి ర్యాలీ నిర్వహించామని.. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాల పై పోరాటాలు కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్ పేర్కొన్నారు.ఎస్ఎస్ఐ నగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అని వారు అన్నారు. ఏదైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధుల పైన విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి విద్యార్థులు మోసం చేసింది అని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అదేవిధంగా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో కళ్లకు గంతలు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ప్రవీణ్, శివ, తరుణ్, విజయ్, తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

దామరగిద్ద నవంబర్ 6 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ఆదేశాలనుసారంగా దామరగిద్ద మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ బోధనతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించి రోజు సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను సంసిద్ధం చేస్తున్నామని అన్నారు. అనంతరం పాఠశాలలో ప్రత్యేక తరగతులను ప్రధానోపాధ్యాయులు సురేష్ పరిశీలించి విద్యార్థులు కష్టపడి చదివి 10/10 ర్యాంక్ సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున్ స్టాప్ సెక్రటరీ శంభులింగం అమృత్ తిప్పన్న శ్రీనివాస్ రెడ్డి గుంపు బాలరాజు పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులకు ఈ నెల 12న ప్రత్యేక ప్రజావాణి

మహబూబ్ నగర్ నవంబర్ 06 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలోని దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సమస్యల పరిష్కారార్థం నిర్వహించాల్సిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి జరీనా బేగం తెలిపారు. ఈ ప్రత్యేక ప్రజావాణి ఈ నెల 7వ తేదీన నిర్వహించాల్సి ఉండగా అత్యవసర సమావేశాల కారణంగా వాయిదా పడిందని ఆమె పేర్కొన్నారు. తాజాగా నిర్ణయించిన ప్రకారం, ప్రత్యేక ప్రజావాణి ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులు తమ సమస్యలు, అభ్యర్థనలు, సంక్షేమ పథకాలపై సూచనలు తెలియజేసేందుకు ఈ ప్రత్యేక ప్రజావాణికి హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

* **మండల విద్యాధికారి నరసింహ**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మరియు పీ.ఎం. శ్రీ. వీపనగండ్ల ఎం.ఆర్సి, పాఠశాలను, పి.ఎస్. బీ.సీ కాలనీ మరియు పి.ఎస్. ఎస్సీ కాలనీ పాఠశాలలను మండల విద్యాధికారి నరసింహ గురువారం రోజు సందర్శించారు. అలాగే కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థినిలకు తగు సూచనలు ఇచ్చారు. అలాగే మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉండేటట్లు చూడాలని అన్నారు. అనంతరం పి.ఎస్. వీపనగండ్ల ఎం.ఆర్సి. పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు గణితం పట్ల ఎవరైతే వెనుకబడి ఉన్నారు వారిపైన ప్రత్యేక దృష్టి ఉండేటట్లు ఉపాధ్యాయులకు చూడాలన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్.ఎంలు భాను ప్రకాష్,సాయి లత, కల్పన,అరుణ, మరియు ఉపాధ్యాయులు దేవేందర్, సుస్మిత, మరియు సి.ఆర్పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీఓను సుర్ణ ఆదర్శ్ గౌడ్ కు పాత్రికేయుల సన్మానం

చిన్నంబావి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) రిపోర్టర్ : చిన్నంబావి మండల కేంద్రంలో ఇటీవల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సుర్ణ ఆదర్శ్ గౌడ్ ను గురువారం మండల నాన్ అక్రిడేషన్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు అభినందనలు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల నాన్ అక్రిడేషన్ జర్నలిస్టుల సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుర్ణ ఆదర్శ్ గౌడ్, మాట్లాడుతూ, మండల అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా అమలవుతాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో ఫ్రెంట్ మీడియా సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు.పాత్రికేయులు కొత్త ఎంపీడీఓ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రామస్వామి. రిపోర్టర్లు దేగ శేఖర్ చారకొండ బాబు ఎస్ శ్రీనివాసులు తగరం చిన్న కుర్మయ్య విష్ణు ఆంజనేయులు పెరుమాళ్ళ వెంకటేష్ శివ కృష్ణ దేవని కురుమయ్య తదితరులు ఉన్నారు.

# మాదాసి కురువ కుటుంబాలకు
## ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్

* **తహశీల్దార్ శ్రీనివాస్ కు మాదాసి కురువ సంఘ నాయకుల వినతి పత్రం**



చిన్నంబావి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా చిన్నంబావి మండల తహశీల్దార్ కార్యాలయంలో మాదాసి కురువ సంఘ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల మాదాసి కురువ సంఘ అధ్యక్షుడు గోపాల మల్లికార్జున్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా మాదాసి కురువలకు ఇవ్వాల్సిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పటికీ ఇవ్వకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రభుత్వం నుంచి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు. అర్హులైన మాదాసి కురువ కుటుంబాలకు పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మాదాసి కురువలు ప్రధానంగా అడవుల ప్రాంతాల్లో గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తూ, అక్షరాస్యత లేకపోవడం వల్ల ఎన్నో సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని గోపాల మల్లికార్జున్ తెలిపారు. చదువులేమి కారణంగా బాల్యవివాహాలు వంటి సమస్యలు కూడా ఈ వర్గంలో అధికంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో, అంటే 2014కి ముందు, అక్షరాస్యత లేమి కారణంగా రెవెన్యూ అధికారులు మాదాసి కురువలకు బీసీ (బీసీ బీ 11) కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్టు ఆయన వివరించారు. అయితే 2014 తరువాత ప్రభుత్వం మాదాసి కురువలను ఎస్సీ వర్గంలో గుర్తించినప్పటికీ, ఇప్పటికీ కురుమ కురువ పేరుతో తప్పుడు సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.మాదాసి కురువ జాతి ఎస్సీ జాబితాలో 30వ నంబరులో ఉందని, రెవెన్యూ అధికారుల తప్పిదాల వలన ఈ వర్గానికి చెందిన కుటుంబాలు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటున్నాయని గోపాల మల్లికార్జున్ పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి ఎస్సీ కమిషనర్ జారీ చేసిన 1268 మెమో ప్రకారం మాదాసి కురువ సర్టిఫికెట్లు వెంటనే జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గౌరవ ఆధ్యక్షుడు ఆకుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం గ్రామంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం

* **చౌకధర దుకాణాన్ని పరిశీలించిన.**
* **ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు.**



కొల్లాపూర్ నవంబర్ 6 ప్రజా జ్యోతి : రామాపురం గ్రామంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం చౌకధర దుకాణాన్ని ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు పరిశీలించారు. ఆకునమోని చంద్రయ్య యాదవ్. చౌక ధర దుకాణం లో ఉన్న రేషన్ బియ్యాన్ని సంచుల్లో ఉన్న రేషన్ బియ్యం చిట్టెలు కట్టి ఉండడాని గమనించిన ఆకునమోని చంద్రయ్య యాదవ్. చౌక ధర దుకాణం డీలర్ కలమూరి శ్రీనువాసులు ని మరియు రేషన్ బియ్యం తీసుకోవడానికి వచ్చిన గ్రామ ప్రజలను రేషన్ బియ్యం యొక్క నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చౌక ధర దుకాణం రేషన్ షాప్ డీలర్ కలమూరి శ్రీనివాసులు మాట్లాడుతూ. గత నెలలో మిగిలిన పాత స్టాకు మాత్రమే చిట్టెల కట్టి ఉన్నది ప్రస్తుత ఈనెల బియ్యం ఒక మాదిరిగా బాగానే ఉన్నాయి అని చెప్పారు. అనంతరం వారితోపాటు గ్రామ ప్రజలు మాట్లాడుతూ. కొంతమేర చిట్టెలు కట్టిన బియ్యం తోపాటు అక్కడక్కడ తెల్ల పురుగు వస్తున్నప్పటికీ సన్న బియ్యం కావడంతో వాటిని ఇంటిదగ్గర తెల్ల పురుగుని ఏరి పడవేసి శుభ్రం చేసుకుని అవే బియ్యాన్ని వండుకొని తింటున్నామని మాట్లాడారు. అనంతరం ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకి కేంద్ర ప్రభుత్వ ఉచితంగా అందిస్తున్న బియ్యం పేద మధ్యతరగతి కుటుంబాలకు జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం చౌకధర దుకాణం ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని నాణ్యతతో లేవని మాట్లాడారు.తెల్ల పురుగుతో చిట్టెలు కట్టి మక్కిపోయిన బియ్యాన్ని పంపిణీ చేయడం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉన్నందువలన నాణ్యతతో కూడుకున్న బియ్యాన్ని మాత్రమే చౌక ధర దుకాణం ద్వారా ప్రజలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాని సామాజిక కార్యకర్త చంద్రయాదని కోరారు. అదేవిధంగా సివిల్ సప్లై అధికారులు ఎప్పటికప్పుడు రేషన్ దుకాణాలను అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహించి తెల్ల పురుగు చెట్టెలు కట్టి మక్కిపోయిన బియ్యాన్ని వెనక్కి పంపించి నాన్నతో కూడుకున్న మంచి బియ్యాన్ని సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార యంత్రాంగానికి మొరపెట్టుకున్నారు. లేని పక్షంలో ప్రజలకు ఏదైనా జరగరానిది జరిగి ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యం బారిన పడితే కనుక సివిల్ సప్లై అధికారులు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని మాట్లాడారు. దారిద్రతిరేకకు దిగువనున్న పేద మద్దతు గ్రామీణ ప్రజలకు చౌక ధర దుకాణం ద్వారా నిత్యవసర వస్తువులైన మంచి నూనె, చింతపండు, చక్కెర, కందిపప్పు, గోధుమలు, సబ్బులు, ఆకుకూరలు కూరగాయలను మొదలగు నిత్యవసర సరుకులను తక్కువ ధరకు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



## జీవనం కోసం ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి

# గొర్రెలు మేతల కోసం వలస

కొల్లాపూర్ నవంబర్ 6 ప్రజా జ్యోతి : మదారికురువ లు వీరు ఆర్థికంగా సామాజికంగా సాంఘికంగా.విద్యాపరంగా ఉధ్యోగ పరంగా ఈ జాతి వెనుకబడి ఉండడవలన వీరిని గుర్తించిన డాక్టర్ భీం రావ్ అంభేడ్కర్ కేంద్ర షెడ్యూల్ కులాల జాబితాలో రాజ్యాంగబద్ధంగా ఉందని అదేవిధంగా ఎస్సీల జాబితాలో మమ్మల్ని గుర్తించి కుల సర్టిఫికెట్లు కూడా మాకు డెలివరీ చేయాల్సిందిగా మాదాసి కురువలు మండల రెవెన్యూ ఎమ్మార్వో కు వారి సంఘం లెటర్ ప్యాడ్ మీద లిఖితపూర్వకంగా వారికి రావలసిన హక్కుల గురించి రాసి మాదాసి కురువ సంఘం సభ్యులు మండల ఆఫీస్ ఆవరణలో ఎమ్మార్వో కు సమర్పించారు. వీరి వృత్తి గొర్రెలు మేకల కాపరులని వీరు ఊరికి దూరంగా అడవుల్లో నెలల తరబడి గొర్రెలుమేకలు కాచుకుంటూ జీవనం కొనసాగిస్తారు వీరు పూర్వం ఈ గొర్రెలుమేకల ను మచ్చిక చేసుకొని వాటిని కాసి అదే వృత్తి గా స్వీకరించిన మదాసికురువ మదారికురువ జాతి ఎక్కువుగా పచ్చిక బైళ్ళు ఎక్కడ ఉంటే అక్కడికి వలస లు వెళ్లి గొర్రెలు మేకలు కాచుకునే వృత్తి వీరిది పగలు ఒక వైపు అలా రాత్రికి ఇలా కొత్త ప్రాంతం లో మేతలకు వెళ్ళినప్పుడు దొంగలు రాత్రిపూట దొంగతనం చేయకుండా ఉండేందుకు గొర్రెలు మేకలు కాపరులు వంతులు వేసుకుని మేలుకొని రేయింబవళ్ళు కంటికి నిద్రను దూరం చేసుకొని ఆ జీవాలను రక్షించుకునేందుకు తీవ్రమైన ఇబ్బందులను



ఎదుర్కొంటారు అలాగే రాత్రి సమయాల్లో క్రూరమృగాలు పులులు సింహాలు కూడా జీవాల మందలపై దాడి చేసి వారి జీవాలను చంపి తినడానికి తీసుకువెల్లి ఆ కాపరికి ఆర్థికంగా నష్టం చేస్తుంటాయి ఇది వారి జీవన విధానం. అడవిలో గొర్రె ఈనిన పిల్లల ను వాటిని భూజాన వేసుకొని పగలంతా దాదాపుగా రోజుకు 60 నుండి 100 కీలోమీటర్లు కాలినడకన నడుచుకుంటూ జీవాలను మేపుకొని వాటిని గూటికి చేర్చిన తరువాత. ఆ ఈనిన గొర్రె పిల్లను గూటికి వేసేదాక చిన్న పిల్లల ను రక్షణ కోసం వాడే గూడు ఉంటుంది వాటిలో వేసి తన దినచర్యను ముగిస్తాడు. గొర్రె పిల్లను భూజాన వేసుకోవడం ఆ మైలు బట్టలకు అంటుకోవడం వలన వీరిని అంటరాని వాళ్లు అని అంటరానితనం ఉండటం వల్లనే మమ్మల్నిబహిష్కరించారు అని ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు. ఊరిలో ఉన్న కుక్కలు కూడా మా మీదికి భౌభౌ అంటు వచ్చేవి గొర్రెలు కాచే సమయంలో పొలం లోకి వెళ్లి గొర్రెలు మేస్తే కురువ నాకొడడుకా కురువ పెండ్లాం ని దెంగా అని దూషించి మమ్మల్ని మానసికంగా క్షోభకు గురిచేసి మా గొర్రెలను ఎత్తుకు వెళ్ళి తప్పు కట్టించుకునే వారు. ఎక్కువ సమయం అడవిలో గొర్రెలను మేకలను వాటికి మేత మేపుతూ ఎండనక గాలనక చలికి వర్షంకి లెక్క చేయక చేత సద్ది భోజనం చిక్కంతో చేతిలో కర్ర తో కుక్కను వెంటబెట్టుకొని జీవాలను మేపుతూ పాములు , తేళ్ళు విషపురుగుల నుండి తన ప్రాణాలను లెక్క చేయక వాటిని సంరక్షించుకుంటూ ఆరోగ్య కరమైన సమాజాన్ని స్రుష్టించేందుకు నాణ్యమైన పౌష్టికాహార మాంసం ను సమాజానికి పరిచయం చేసి అందించినది ఈ మదాసికురువ , మదారికురువలే జీవాలను అమ్మడం ద్వారా వచ్చిన ధనంతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు , ఇలా సంచార జీవనం లో ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి గొర్రెలు మేకలు మేతలకోసం వలస వెళుతుంటారు. అందువలన కుటుంబం సభ్యులు ఉరిలో ఉండటం వలన ఊరికి దూరంగా ఆరు నెలలు జీవాల మేత కోసం వలస వెళ్ళి వస్తు ఉండటం తో నా ప్రేమ మా దోపిడీని ప్రభుత్వాలు పరిగణంలోకి తీసుకొని మమ్ములను యస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ ను మాకు అందే ఫలాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలా వలస వెళ్లిన దగ్గర దారిదోపిడి దొంగల నుండి తనని తాను రక్షించుకొనుటకు తన దగ్గర చిన్న కత్తి ని రక్షణకోసం ఉంచుకుంటాడు. ఇన్ని సమస్యల సుడిగుండం లో వీరి జీవనస్థితిగతులు ఉండడం ఇలాంటి కష్టాలను అనుభవిస్తున్న మాదాసి కురువలం మా జాతి పడుతున్న కష్టాలను అడవిలో ఎదురవుతున్న సవాళ్ళను దృష్టి లో ఉంచుకొని అన్ని జాతులతో పాటు మమ్ములను కూడా ప్రభుత్వము గుర్తించి మాకు సమ సమాజం లో అభివృద్ధి పథంలో రిజర్వేషన్ ఇవ్వాలనిబి ఎస్.సి రిజర్వేషన్ కల్పించి మాకు తగు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాదాసి కురువలు కొనియాడారు.





## జమన్ గడ్డ పాఠశాలను మండలవిద్యాధికారి, ఇమ్మానుయేలు ఆకస్మిక విజిట్

కొల్లాపూర్, నవంబర్ 6, ప్రజా జ్యోతి : జమాన్ గడ్డ ఎంపీపీ ఎస్ పాఠశాలను మండల విద్య అధికారి ఎంఈఓ ఆకస్మికంగా విజిట్ చేశారు. అక్కడి విద్యార్థుకు అడిగిన ప్రశ్నలకు వాటికి సమాదానాలు విద్యార్థులు చెప్పనైనది. అక్కడివిద్యార్థిని అయిన జయశ్రీ 5 వ. తరగతి విద్యార్ధి పాటని చదివి చక్కగా సమాధానములు చెప్పనైనది. ఎంఈఓగా పెద్దగా ఐనకా ఏమవుతావు అన్నప్రశ్నకు. ఆ విద్యర్తి డాక్టర్ అవుతానని చెప్పింది. డాక్టరే ఎందుకు అవుతావు అన్న ప్రశ్నకు పెదప్రజలు వారి పిల్లలకు నేను ఉచితంగా ట్రీట్మెంట్ చేస్తాను. విరికోసమైన నేను డాక్టర్ అవుతాను అని ఆ అమ్మాయి పలుకడంతో ఎం ఈ ఓ గా నాకు చాలా సంతోషం కల్గినది అని మాట్లాడారు. మిగిలిన విద్యార్థులతో అందరు ఈమెవలె చక్కగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని అందరిని అభినందించనైనది. అటుతరువాత అక్కడి విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు మరియు రిజిస్టర్లు పరిశీలించనైనది.వంట ఏజెన్సి వారితో విద్యార్థులకు నాణ్యమైన,వేడివేడి భోజనం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.



## ఆటో డ్రైవర్లకు

## రోడ్డు భద్రత నియమాల పై అవగాహన

: **కోస్గి ఎస్సై బాలరాజు**

నారాయణపేట జిల్లా ప్రతినిది, ప్రజాజ్యోతి నవంబర్ 06: నారాయణపేట జిల్లా కోస్గి టౌన్ లో ఎస్సై బాలరాజు గారి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు మాట్లాడుతూ... ప్రజల ప్రాణ భద్రత మనందరి బాధ్యత అని ఆటో డ్రైవర్లు ఎల్లప్పుడూ జాగ్రత్తగా వాహనాలు నడపాలనీ చిన్న పాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది అని తెలిపారు.అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను, కూలీలను ఎక్కించికోరాదని అలాగే ప్రయాణికులతో మర్యాదపూర్వక ప్రవర్తన,చట్ట ఉల్లంఘనలకు పాల్పడరాదని సూచించారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని,మద్యం సేవించి వాహనాలు నడపరాదు,ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# బాల్య వివాహం అనే సామాజిక సమస్యను అదిగమిద్దాం

**: శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్06:దేశ పౌరుల సామాజిక బాధ్యతగా భావించి,బాల్య వివాహాలు అనే సామాజిక సమస్యను అదిగమించాలని శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్ పిలుపునిచ్చారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రం ఎస్.ఆర్ గార్డెన్ లో పూజారులు, పాస్టర్లు, క్వాజీలు,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఫంక్షన్ హాల్ యజమానులు, సౌండ్ సిస్టమ్ యజమానులు, వంట మాస్టర్స్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహ రహిత సమాజం కోసం కృషి చేయాలనీ, నారాయణపేట జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని,బాల్య వివాహ రహిత జిల్లాగా మారుద్దామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్, సి.ఐ శివ శంకర్, ఎస్.ఐ వెంకటేశ్వర్లు,డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ,మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ అధికారులు శ్రీలత, నర్సింహులు, జిల్లా బాలల సంరక్షణ అధికారి కరిష్మ, అనిత,తిరుపతయ్య, నర్సిములు,కవిత,అశ్విని,సంతోష,విజయ్ కుమార్, శ్రవణ్ కుమార్,లక్ష్మణ్ నాయక్, బాల్ రాజ్, భారతి, ఏ.వీ.ఏ నరేష్, విజన్ సంస్థ ప్రతినిధులు రవికుమార్, అనిత తదితరులు పాల్గొన్నారు.



# విద్యా కార్యక్రమాల గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్06:చదువుల పండుగ పిల్లలను ఆత్మవిశ్వాసం ఆలోచన శక్తి పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థులలో నేర్చుకునే ఉత్సాహాన్ని పెంపొందించేందుకు చదువుల పండగ కలలు కనేద్దాం నేర్చుకుందాం సాధిద్దాం అనే ప్రత్యేక విద్యా కార్యక్రమాల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుల పండగ పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని సంభాషణ నైపుణ్యాలు పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రీడ్ ఏ తాన్, స్పార్క్ (స్పెల్లింగ్ అండ్ క్విజ్), మనీ మంత్ర, స్పేస్ అవర్, టీ మేకర్ స్పేస్ అండ్ ఏటీఎం ల్యాబ్, వేదిక్ మ్యాస్, ఫ్యూచర్ డాట్స్ కెరీర్ గైడెన్స్, యంగ్ ఒరేటర్ క్లబ్ ఒంటి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. డీఈఓ గోవిందరాజు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ ఈ కార్యక్రమాలపై అవగాహన కలగాలన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో ఈనెల 10 నాటికి క్విజ్ స్పెల్ బి రీడింగ్ పోటీలు నిర్వహించి మండల స్థాయిలో ఈ నెల 11న ఫైనల్ పూర్తి చేయాలని ఎంఈఓ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**




నారాయణపేట జిల్లా ప్రతినిది, ప్రజాజ్యోతి నవంబర్06:నారాయణపేట జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి హౌసింగ్ అధికారులు,అన్ని మండలాల ఎంపీడీవో లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి? వాటిలో ఎన్ని బేస్ మెంట్, రూఫ్, స్లాబ్ దశల్లో ఉన్నాయి ? ఇంతవరకు ఎన్ని పూర్తయ్యాయి? అని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. మండలాల వారీగా ఎంపిడివోలకు ఇచ్చిన ఇండ్ల నిర్మాణాలలో ఎవరెవరు లక్ష్యం చేరుకున్నారని ఎంపిడివోలను ప్రశ్నించారు. లక్ష్య సాధనలో వెనకబడి ఉన్న నర్వ, మరికల్, మక్తల్ మండలాల ఎంపిడివోలను కలెక్టర్ వివరణ కోరారు. ఆయా ఎంపిడివోలు ఇసుక, మొరం, వర్షాల కారణంగా ఇండ్ల నిర్మాణాలకు ఆటంకం కలిగిందని తెలపగా, అత్యధికంగా వర్షాలు కురిసిన ఇతర జిల్లాల్లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, కానీ మన జిల్లాలో ఇలాంటి కారణాలతో నిర్మాణాలు నిలిచి పోయాయని చెప్పడం సరి కాదన్నారు. వారం రోజుల్లో నిర్మాణాలను వేగిరం చేయాలన్నారు. ఇప్పటి వరకు అసలు నిర్మాణాలను మొదలు పెట్టని వారి ఇండ్లను 45 రోజుల కాల పరిమితి నిబంధన ప్రకారం రద్దు చేయాలని కలెక్టర్ చెప్పారు. కొత్తగా వచ్చిన ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.అనంతరం ఇందిరా డైరీ షీప్ ఫామింగ్ స్కీమ్ కింద కొడంగల్ నియోజక వర్గంలోని మద్దూరు, కొత్తపల్లి, గుండుమాల్, కోస్గి మండలాలతో పాటు మద్దూరు, కోస్గి మున్సిపాలిటీ లలో 631 అప్లికేషన్స్ లు వచ్చాయని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ రషీద్ కలెక్టర్ కు వివరించారు. వచ్చిన అప్లికేషన్స్ లను ఆయా మండలాల ఎంపీడీవో లు వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవో లు గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఆస్తి పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు రోజూ నిర్ణీత సమయంలోపు గ్రామాలకు చేరుకుంటున్నారా ? అని అడిగి తెలుసుకున్నారు. అలాగే బాల్య వివాహాల నివారణకు సంబంధించి ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని అడిగారు.అన్ని గ్రామా పంచాయతీ కార్యాలయాలు,మండల కార్యాలయాల్లో హెల్ప్ లైన్ నంబర్ ను రెండు రోజుల్లో రాయించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డిఆర్డిఓ మొగులప్ప, హౌసింగ్ డీ.ఈ, అన్ని మండలాల ఎంపీడీవో లు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా బాట

*** జిల్లా విద్యుత్ శాఖ అధికారి కే. వెంకట నరసింహారెడ్డి**



వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 6: విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్ఈ) కె వెంకట నరసింహారెడ్డి స్పష్టం చేశారు. వెల్దండ మండల కేంద్రంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పలు వీధుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ మట్ట వెంకటయ్యగౌడ్ మండల కేంద్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఎస్ ఈ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసులను విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సమస్యలు గ్రామస్థాయిలో ఎంత మాత్రం ఉండకుండా పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ వినూత్నంగా ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య పరిష్కరించేందుకు కొత్తగా విద్యుత్తు అదనపు నియంత్రికులతో పాటు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడం అవసరమున్న చోట మధ్యలో విద్యుత్ స్తంభాలను కొత్తవి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడ విద్యుత్ సమస్యలున్న తమ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఏఓ పార్థసారథి, లైన్మెన్లు లక్ష్మణ్ నాయక్, లస్కర్ నాయకులు, భరత్ గౌడ్, కాలనీవాసులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ సంగీత నాటకరంగ అకాడమీ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు



జడ్చర్ల, నవంబర్ 06, ప్రజా జ్యోతి : జడ్చర్ల పట్టణంలో భిన్న మతాల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తున్న అలైబలై కార్యక్రమాన్ని ప్రతీ ఏడాది నిర్వహిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన ప్రముఖ నేత బాద్మి శివకుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రజాసేవను ధ్యేయంగా చేసుకున్న శివకుమార్ రాజకీయ, సామాజిక రంగాల్లోనూ తనకంటూ ప్రత్యేక చరిష్మాను ఏర్పరుచుకున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్‌గా తన పదవీకాలంలో సాంస్కృతిక రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ఆయన వినయశీలి, సామాజిక స్పృహ కలిగిన నాయకుడిగా పేరుగాంచారు. అలైబలై వేదిక ద్వారా మత, సామాజిక సౌభ్రాతృత్వాన్ని బలోపేతం చేస్తూ శివకుమార్ జడ్చర్ల ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, న్యాయవాదులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ప్రజాసేవలో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో జడ్చర్ల ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ తెలుగు శేఖర్, జాయింట్ సెక్రటరీ మల్లేష్, న్యాయవాది శంకర్ జవహర్, జర్నలిస్టులు డేవిడ్, ఎడ్ల బాబయ్య, కే. రఘు తదితరులు పాల్గొన్నారు.